# చేనేత కుటుంబ ఉపాధి సంఘం

## పరిచయం

జౌళి రంగంలో చేనేత వస్త్ర పరిశ్రమ చాలా కీలకమైనది. తక్కువ పెట్టుబడితో ఎక్కువ మందికి ఉపాధిని అందిస్తున్నది. ఇది పేదల జీవనోపాధి రంగం. విస్తారంగా మానవ వనరులు గల మనలాంటి దేశంలో ఇటువంటి ఉపాధి రంగాలు ఉండటం భారతీయులకు ఒక వరం. అయితే అవగాహనలేమి పాలకులు, అధికారులు ఆధునికమే ప్రగతికి మార్గమని ఆధునిక మోజులో పేదల జీవనోపాధికి ఎసరుపెడుతున్నారు. మానవ శ్రమకు బదులుగా యంత్రాలను ప్రవేశపెట్టి యంత్రాల ద్వారా ఉత్పత్తి చేయాలని కొత్త కొత్త విధానాలను రూపొందిస్తున్నారు. దీనివలన చేనేత వంటి చేతివృత్తులు చతికిలబడే ప్రమాదం పొంచి ఉన్నది. ఈ విధానాల వలన జౌళి రంగంలో వచ్చిన మార్పులు చేనేతకు చేటు కానున్నాయి. పర్యవసానంగా గ్రామీణ, నగర ప్రాంతాలలో పేదరికం పెరగడం, పర్యావరణం సమస్యలు తలెత్తడం వంటివి జరుగుతన్నాయి. ఈ పరిణామాన్ని గుర్తించని ప్రభుత్వ అధికారులు, పాలకులు ఒంటెద్దు పోకడగా వ్యవహరిస్తున్నారు.

ఇటువంటి పరిస్థితుల్లో కార్మికులు కుటుంబమంతా రోజంతా కష్టపడినా వారికి వచ్చేది రెండుపూటలకైనా సరిపోదు. దీనంతటికి కారణాలు అనేకం ఉన్నాయి. వీటిలో ప్రత్యక్షంగా కనబడుతున్న వాటిని గమనిస్తే ముడిసరుకు–ఉత్పత్తి–మార్కెట్ ఈ గొలుసులో వ్యాపార సంబంధాలు చాలా కీలక పాత్ర పోషిస్తాయి. వ్యాపారంలోని మధ్యదళారుల వలన చేసిన కష్టం చెయ్యిదాటి దళారుల పాలవుతున్నది. ప్రస్తుతం చేనేత వస్త్ర ఉత్పత్తి వ్యవస్థలో మాస్టర్‌వీవర్ వ్యవస్థ బాగా బలంగా ఉన్నది. ఆ తరువాత స్థానంలో సహకార రంగం ఉన్నది. ఈ రెండింటిలో ఏ వ్యవస్థలోనూ కార్మికులకు గిట్టుబాటు వేతనం లేదా శ్రమకు తగిన ఫలితం అందడం లేదు. రెండింటిలో ఏ వ్యవస్థలోనూ కార్మికులకు గిట్టుబాటు వేతనం లేదా శ్రమకు తగిన ఫలితం అందడం లేదు. రెండింటిలోనూ శ్రమదోపిడీ పెద్ద ఎత్తున జరుగుతున్నది. అక్కడక్కడా స్వతంత్ర కార్మిక వ్యవస్థ ఉన్నది. ఈ వ్యవస్థ కుటుంబ జీవన అభివృద్ధికి తోడ్పడుతుందని కార్మికుల నమ్మకం. ఈ వ్యవస్థను తమ ఆధీనంలోకి తెచ్చుకోవాలని మాస్టర్ వీవర్ వ్యవస్థ బలంగా ప్రయత్నిస్తున్నది.

ఈ నేపథ్యంలో కార్మకుల అభిప్రాయం మేరకు వారు కోరుతున్నట్టుగా స్వతంత్రకార్మిక వ్యవస్థలో సామూహిక ఉత్పత్తులు చేయడం, ప్రత్యక్ష మార్కెట్ సంబంధాలు ఏర్పరచుకోవడం, అవసరమైన పెట్టుబడిన సభ్యుల సహకారం, సంస్థలు, బ్యాంకుల ద్వారా సమకూర్చుకోవడం. దీనివలన మార్కెట్‌కు అనుకూలమైన డిజైన్‌లను ఉత్పత్తి చేయడం, తద్వారా కార్మికుల వేతనాలలో మార్పు తెచ్చుకోవడం, మహిళలకు ప్రాధాన్యతనివ్వడం, కార్మికుల సృజనాత్మకతను వెలికితీయడం జరుగుతుంది. దీనివలన చేనేత కుటుంబాల జీవన పరిస్థితులను మెరుగు చేసుకోవచ్చుననే అభిప్రాయంతో ఈ ప్రయత్నం. ఇందుకోసం చేనేత ఉపాధి పొదుపు సంఘాలను ఏర్పరచి వీటిని వేదిక చేసుకోవాలని చిప్ ఉద్దేశించింది.

## ఉద్దేశం

- కార్మికులలో సహకార స్ఫూర్తితో పొదుపు సంఘాల నిర్మాణం
- వ్యక్తిగత పొదుపును సామూహికంగా చేయడం
- కార్మికుల నైపుణతను, సృజనాత్మకతను వెలికితీయడం
- మార్కెట్‌పై అవగాహనపరచి, మార్కెట్‌కు అనుగుణమైన ఉత్పత్తులను ప్రోత్సహించడం

- కార్మికుల మనస్థత్వంలో మార్పు తీసుకురావడం
- ప్రస్తుత మార్కెట్ నుండి కొత్త మార్కెట్ అవకాశాల కోసం వెతకడం
- పర్యావరణ అనుకూల ఉత్పత్తులను ప్రోత్సహించడం
- స్వతంత్ర కార్మిక వ్యవస్థలో సామూహిక ఉత్పత్తులను ప్రోత్సహించడం
- మజూరీల పెరుగుదలకు కృషి చేయడం
- మార్కెట్‌తో ప్రత్యక్ష వ్యాపార సంబంధాలను ప్రోత్సహించడం
- దేశీయ, అంతర్జాతీయ పరిణామాలపై అవగాహనపరచడం
- చేనేత పథకాలను వినియోగించుకోవడం
- జెండర్ దృక్పథంతో కార్మికులను చైతన్యం చేయడం
- సంఘాల ద్వారా వచ్చిన ఫలితాలను చేనేత అనుకూల విధానాల కోసం కృషి చేయడం

## ఇప్పటి వరకు ఏం చేశాం

- చీరాల, చౌటుప్పల్‌లో ఒక్కరు చొప్పున Field Assistant లను నియమించడం
- Field Assistants సహాయంతో రెండు ప్రాంతాలలో 10 గ్రూపుల ఏర్పాటు
- చీరాలలో, నల్లగొండలలో సంప్రదాయ డిజైనర్‌లను నియమించడం
- నల్లగొండలో అదనంగా ఇద్దరు Field Assistant లను నియమించడం

## గ్రూపు ఏర్పాటుకు అనుసరించిన పద్ధతి

- ప్రస్తుతం మగ్గం నేస్తున్నవారై ఉండాలి
- ఒకే ప్రాంతానికి చెందిన వారై ఉండాలి
- ఒకే ఆర్థిక, జీవన ప్రమాణం కలవారై ఉండాలి
- 21-55 సంవత్సరాల మధ్య వసస్కులై ఉండాలి
- భార్య భర్తలిద్దరు సభ్యులుగా ఉండాలి
- దారిద్ర్య రేఖకు దిగువనున్నవారు

**గ్రూపు సామర్థ్యత ఏం చేశాము**

- గ్రూపు స్థాయి సమావేశాలు నిర్వహించడం
- లీడర్లతో సమావేశాలు
- పుస్తక నిర్వహణ
- పుస్తకాల నిర్వహణపై అవగాహన కార్యక్రమం
- చిప్ నిర్వహించే అవగాహన కార్యక్రమాల్లో భాగస్వాములను చేయడం
- న్యూస్ లెటర్స్, బుక్‌లెట్స్, వాస్తవాల నివేదికలు అందించడం

**గ్రూపు చేస్తున్న మంచి సాధనములు (Best Practices)**

- క్రమం తప్పకుండా నెలకు రెండు సార్లు సమావేశం
- క్రమం తప్పని పొదుపు
- గ్రూపు స్థాయి పుస్తకాల నిర్వహణ
- వ్యక్తిగత పుస్తకాలు
- మంచి నాయకత్వం (Good leadership)
- రొటేషన్ పద్ధతిలో బ్యాంకులో జమచేయడం
- క్రమం తప్పని పొదుపులు
- అంతర్గత అప్పులు
- బాహ్యరుణాలు ఉత్పత్తి నిమిత్తం తీసుకోవడం
- వ్యాపార అభివృద్ధి ప్రణాళికల తయారీ (Business development plan) సమిష్టిగా చేయడం
- మహిళల భాగస్వామ్యం
- బ్యాంకులతో ఆర్థిక లావాదేవీలు

**ఆర్థిక అంశాలు**

సంఘాలలోని సభ్యులు 'చిప్' ప్రవేశించేంత వరకు మాస్టర్ వీవర్ దగ్గర ముడిసరుకును తెచ్చుకోవడం, ముడిసరుకుతోపాటు ఉత్పత్తి చేయబోయేదానికి కూలీ తీసుకోవడం ఇక్కడ జరుగుతున్న అలవాటు. చీరాల, నల్లగొండ రెండు ప్రాంతాలలోను ఇదే పద్ధతి అమలులో ఉన్నది.

**క్రింది గ్రూపుల్లో ప్రాథమిక వ్యాపార అభివృద్ధి ప్రణాళిక చేశాము.**

1. ఓం మహిళా చేనేత పొదుపు సంఘం, నారాయణ పురం
2. గాయిత్రి చేనేత కుటుంబ ఉపాధి పొదుపు సంఘం, సిరిపురం
3. శృతి సమభావన పొదుపు సంఘం, పల్లెర్ల
4. జయలక్ష్మి పొదుపు సంఘం, నిడమానూరు
5. స్రవంతి చేనేత మహిళా పొదుపు సంఘం, గురవయ్య కాలని
6. మదర్ ఇండియా చేనేత మహిళా పొదుపు సంఘం, వేటపాలెం

### ఇప్పటి వరకు ఉత్పత్తికి అవసరమైన పెట్టుబడి సహకారం

| క్ర.స. | గ్రూపు పేరు | మొదటి దశ | రెండవ దశ | మొత్తం |
|---|---|---|---|---|
| 1. | గాయత్రీ చేనేత మహిళా పొదుపు సంఘం | 32,900 | 20,000 | 52,900 |
| 2. | ఓం చేనేత మహిళా పొదుపు సంఘం | 13,000 | 25,000 | 38,000 |
| 3. | శృతి సమభావన పొదుపు సంఘం | 20,000 | – | 20,000 |
| 4. | జయలక్ష్మి పొదుపు సంఘం | 12,000 | – | 12,000 |
| 5. | సంగీత సమభావన చేనేత ఉపాధి సంఘం | 30,000 | – | 30,000 |
| | మొత్తం : | 1,07,900 | 45,000 | 1,52,900 |

### ఉత్పత్తి ప్రక్రియలో ఎదురైన సమస్యలు

### సంగీత సమభావన పొదుపు సంఘం

సంగీత సమభావన పొదుపు సంఘం చౌటుప్పల్‌లో ఉన్నది. ఈ సంఘం ఏర్పాటుకు మూలకారణం వర్ష మహేంద్ర, చిప్ ప్రవేశానికి ముందు వర్ష రమేష్‌తో కలిసి పని చేయుచున్నారు. వీరి పరిచయం మేరకు 'చిప్' రమేష్‌తో కలసి సంఘం ఏర్పాటు చేశాము. అయితే వర్షగారు మార్కెట్ ఆర్డర్ ఉన్నది అని 30,000 రూపాయల పెట్టుబడి అవసరం అవుతుందని తెలిపారు. జూన్ 2004న ఆ ప్రకారమే 'చిప్' ద్వారా 30 వేల రూపాయలను ముడిసరుకుకు పెట్టుబడిగా అందజేశాము. ఉత్పత్తిలో రెండు ధానులు రిజెక్ట్ చేశారు. ఉత్పత్తి అనంతరం మార్కెట్ చేశారు. ఇంతవరకు బాగానే జరిగింది.

### ఎదురైన సమస్యలు

- డిజైనర్ హైదరాబాద్‌లో ఉండడం వలన కార్మికులకు కాలయాపన, రోజులు వృధా అయ్యాయి.
- శ్రమకు తగిన ఫలితం రాలేదు. కూలి గిట్టుబాటు కాలేదు. రోజుకు 20–30 రూపాయలు మాత్రమే గిట్టుబాటయ్యింది
- కార్మికులకు ఉపయోగపడలేకపోయాయి. తొలి ప్రయత్నమే నిరాశకు గురి చేసింది
- డిజైనర్ తమ స్వంత వ్యాపారం కోసం వీవర్స్‌ని పావులుగా ఉపయోగించుకున్నారు
- డిజైనర్ అవసరమైన సమయం కేటాయించలేదు
- చెప్పిన సమయానికి రాకపోవడం దీనివలన కాలయాపన జరిగింది
- జూన్ 2004లో చేసిన ఉత్పత్తికి ఈ రోజు వరకూ చెల్లింపు జరగలేదు. దీనివలన 'చిప్' నుండి జీతాల డబ్బులు CREకి చెల్లించాల్సి వచ్చింది.
- గ్రూపులో కొరవడిన సహభాగస్వామ్యం

### గాయత్రి చేనేత మహిళా పొదుపు సంఘం, సిరిపురం

గాయత్రి చేనేత మహిళా పొదుపు సంఘం సిరిపురంలో ఉన్నది. ఈ గ్రూపులో 90 డ్రెస్ మెటీరియల్ల తయారీకి 32,900 ముడిసరుకుకు పెట్టుబడి అవసరం అవుతుందని వ్యాపార అభివృద్ధి ప్రణాళిక ద్వారా వేసిన అంచనా. ఈ అంచనాను అప్పటి డిజైనర్ వర్ష, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రసాదరావు మరియు గ్రూపు సభ్యులు తయారీ చేశారు. ఇది కూడా జూన్ మాసంలో తయారీ చేశారు. జౌలై 2005లో ఉత్పత్తి ప్రారంభమైనది. ఆగస్టు మాసం 2005లో ఉత్పత్తి పూర్తి అయ్యింది. ఈ విషయానికి డిజైనర్‌కు అనేక మారులు తెలియజేశాము. కానీ డిజైనర్ స్పందించక తాత్సారం చేశారు. దీనివలన డ్రెస్ మెటీరియల్లు గ్రూపు దగ్గరే నిల్వ ఉన్నాయి. ఎన్నో సార్లు బతిమాలిన తరువాత ప్రసిద్ధి సిల్క్స్ బెంగుళూరుకు పంపమన్నారు. వీవర్స్, ఫీల్డ్ అసిస్టెంట్ బెంగుళూరుకు

డ్రెస్‌లు తీసుకు వెళ్లారు. ప్రసిద్ధి సిల్క్స్ వారు వర్మ ఎవరో మాకు తెలియదు, ఆర్డర్ ఏమీ ఇవ్వలేదన్నారు. అయినా మీరు అంతదూరం నుండి వచ్చారు కాబట్టి అని కొంత ఉత్పత్తిని తీసుకున్నారు. దీనికి సుమారు 2.5 వేల వరకూ ఖర్చయ్యింది. ఈ విషయాన్ని డిజైనర్ వర్మాగారికి తెలిపాము. దాదాపు నెల రోజుల తరువాత కళాంజలి హైదరాబాద్‌లో ఆర్డర్ తీసుకున్నాను అక్కడ ఇవ్వమన్నారు. మూడు దపాలు కళాంజలి షోరూంకు వెళితే ఆర్డర్ లేదన్నారు. ఈ విషయాన్ని డిజైనర్‌కు తెలిపితే మీరెవరో మాకు తెవియదు, జూన్ 2005కి నాపని అయిపోయింది. నాకు సంబంధం లేదన్నారు.

### జరిగిందేమిటి

- డిజైనర్ మార్కెట్ ఆర్డర్ కోసమని 'చిప్' డబ్బులతో బెంగుళూరు వెళ్లడం తమ స్వంత పనులు చూసుకోవడం
- మార్కెట్ ఆర్డర్ ఉందని నమ్మబలికి ఉత్పత్తి చేయించడం
- ఉత్పత్తి పూర్తి అయిన ఆరు నెలల వరకూ మార్కెట్ చేయకపోవడం
- మార్కెట్ అవుతుందో లేదోనన్న అనుమానం, భయం కార్మికుల్లో నెలకొంది
- తమ అవసరాల నిమిత్తం ఉత్పత్తికి ముందుగానే వేతనం తీసుకుంటారు. ఉత్పత్తి అయిన ఆరు నెలల వరకూ కూలీలు ఇవ్వలేదు. దీని వలన ఆర్థిక స్థితి కుంటుబడ్డది

### అనుకూల అంశాలు

- సామూహికంగా ఉత్పత్తి చేయగలగడం
- కొత్త డిజైనులు చేయుటకు ఉత్సాహం చూపడం
- బ్యాంకులతో సత్సంబంధాలు ఏర్పడటం
- గ్రూపుగా ఉండటం
- ఆలోచనలో వస్తున్న మార్పు
- మహిళల భాగస్వామ్యం
- పని గంటలు పెంచుకోవడం
- కూలీ రోజుకు 60-80 రూపాయలు గిట్టుబాటు

## డిజైనర్‌తో లేకుండా చేసిన అనుభవం

నారాయణపురం, పల్లెర్ల గ్రామాలలో డిజైనర్ లేకుండా ఉత్పత్తిని ప్రారంభించడమైనది. పల్లెర్ల గ్రామంలోని కార్మికులకు ముడిసరుకు కొనుగోలు, అమ్మకంలో అదనపు ఆదాయం వచ్చింది. ఒక్క చీరకు 100-150 రూపాయల వరకు అదనపు ఆదాయం వస్తుందని అంచనా. ఈ గ్రూపుకు 9 మగ్గాలు 20 వేల రూపాయలు 'చిప్' నుండి, గ్రూప్ సభ్యులు 10 వేల భాగస్వామ్యంతో ఉత్పత్తి ప్రారంభమైనది. ఈ గ్రూపులో ఒక కుటుంబం వారు అదనంగా ఒక మగ్గాన్ని ఏర్పాటు చేసుకున్నారు.

## నారాయణపురం ఒక కొత్త అనుభవం

నారాయణపురంలో "ఓం మహిళ చేనేత కుటుంబ ఉత్పత్తి ఉపాధి పొదుపు సంఘంలో" 10 మంది సభ్యులు ఉన్నారు. 12 మగ్గాలు పని చేస్తున్నాయి. ఇది 27 జనవరి, 2005న ఏర్పడింది. జూలై 2005లో మొదటిసారి 13 వేల రూపాయలతో 4 మగ్గాలు ఉత్పత్తిని ప్రారంభించాయి. అనంతరం వీరు చేసిన ఉత్పత్తిని గమనించిన బ్యాంకు వారు 25 వేలు అప్పు ఇవ్వడానికి సిద్ధమయ్యారు. ఈ సందర్భంలో "చిప్" 25 వేలు, గ్రూపు సభ్యులు ఒక్కొక్క సభ్యురాలు 1500 రూపాయల చొప్పున మొత్తం 15 వేల రూపాయలు, గ్రూపు పొదుపు 8 వేలు మొత్తం కలిపి 73 వేలతో ఉత్పత్తి ప్రారంభమైనది. 73 వేల ముడిసరుకుతో ప్రారంభమైన ఈ వస్త్ర ఉత్పత్తికి 23 వేల రూపాయల అదనపు ఆదాయం వస్తుందని అంచనా. ముడిసరుకు 10 శాతం, కూలితో 12 శాతం, ఇతరములు 5 శాతం ఈ విధంగా వీరి ఆదాయం పెరుగుతుంది. బ్యాంకు పరపతి పెరిగింది.

### డిజైనర్ ఏం చేయాలి

- కొత్త డిజైనులను రూపొందించాలి/మార్కెట్‌కు అనుగుణమైన డిజైనులను రూపొందించాలి
- కార్మికుల ఆదాయం పెరుగుదలకు కృషి చేయాలి
- సంప్రదాయ డిజైనులపై ప్రాథమిక సమాచారాన్ని సేకరించాలి
- కార్మికులకు డిజైనులపై అవగాహన కల్పించాలి
- కొత్త మార్కెట్ అవకాశాలకై కృషి చేయాలి
- 'చిప్' ఏర్పాటు చేసే విధానాలపరమైన సదస్సులు, చర్చలలో పాల్గొనాలి
- సంప్రదాయ డిజైనర్‌లను ప్రోత్సహించాలి
- కార్మికులకు అవసరమైన వ్యాపారణికను ముందుగానే తయారు చేయాలి
- బ్యాంకులు, ప్రభుత్వ శాఖలతో సత్సంబంధాలు ఏర్పాటు చేసుకొని గ్రూపులతో అనుసంధానం చేయాలి

### 'చిప్' బడ్జెట్‌లోని సమస్యలు

మార్కెట్ ఉత్పత్తిని చేయుటుకుగాను 5 నెలలకు 5,57,200 ఉన్నది. ఇందులో గ్రూపుకు 2,00,000 కాగా మిగిలిన 3,57,200 కార్యక్రమము అమలు చేయడానికి. ఇందులో డిజైన్ ఖర్చులు 1 లక్ష 70 వేలు. ఏ వ్యాపారంలోనైనా మొత్తం వ్యాపారంలో 10–20 శాతం మాత్రమే వెచ్చిస్తారు. అయితే ఇక్కడ సామాజిక బాధ్యతతో పని చేయాలి. గ్రూపుల ఏర్పాటుకు బడ్జెట్ ఉన్నది. కానీ గ్రూపు లీడర్ల, సభ్యుల, బుక్ కీపర్ల, ఫీల్డ్ అసిస్టెంట్ల సామర్ధ్యత, నైపుణ్యత పెంపుదలకు అవసరమైన బడ్జెట్ మాత్రం లేదు.

దీనివలన గ్రూపు సామర్ధ్యం పెరగదు. భవిష్యత్తులో సంస్థాగత పరమైన, సంస్థాగత అభివృద్ధిలో సమస్యలు తలెత్తుతాయి. కావున సంఘాల స్వావలంబనను ఆశించేటట్లయితే సంఘాల సామర్థ్యత, నైపుణ్యతల పెంపుదల పర్యవేక్షణకు అవసరమైన బడ్జెట్‌ను ఏర్పాటు చేయాలి.

### గ్రూపులకు కావలసింది

- ముడిసరుకు
- పెట్టుబడి
- మార్కెట్
- పర్యవేక్షణ
- శిక్షణలు

### ముడిసరుకు

ప్రాంతీయ మార్కెట్‌లో నాణ్యమైన నూలు లభించుటలేదు. కావున ప్రభుత్వం లేదా సంస్థ ఆధ్వర్యంలో నూలు కేంద్రం ఏర్పాటు లేదా రెండు నెలలకు అవసరమైన నూలును ఒకే సారి కొనుగోలు చేయడం. దీనివలన నాణ్యమైన నూలు, తక్కువ ధరకు లభిస్తుంది. ఉత్పత్తి వ్యయం తగ్గుతుంది.

### పెట్టుబడి

ముడిసరుకు, నూలు, రంగులకు అవసరమైన పెట్టుబడి కావాలి. కూలీ కార్మికుల Contribution గా ఉండాలి.

## మార్కెట్

అన్నింటి కంటే ప్రధాన సమస్య మార్కెట్. మార్కెట్‌లో అనుభవం ఉండి, ఉత్సాహవంతులైన డిజైనర్‌లు కావాలి. మార్కెట్‌ను అర్థం చేసుకొని ఎప్పటికప్పుడు మార్కెట్‌పై అంచనావేయగలిగిన వారు, కార్మికులతో ఏకమై పని చేయగలిగిన డిజైనర్ అవసరం. వీరు చేనేత ప్రాజెక్టు అమలు చేయు కేంద్రాలలో ఉండాలి.

## పర్యవేక్షణ

ఉత్పత్తి, సంస్థాగతమైన పర్యవేక్షకులు నిరంతరం పని చేయాలి.

## శిక్షణలు

కార్మికుల, ఫీల్డ్ అసిస్టెంట్స్, గ్రూపు లీడర్ల, బుక్‌కీపర్ల సామర్థ్యతను పెంచుటకు అవసరమైన అవగాహన శిక్షణలు ఉండాలి. డిజైను, రంగులలో కార్మికుల నైపుణ్యతను పెంచుటకు అవసరమైన శిక్షణలు ఉండాలి.

## మహిళల పరిస్థితి

చేనేత రంగంలో మహిళలది సాంప్రదాయ జీవితం. ఈ రంగంలో ఇల్లు, పని ఒకే చోట ఉండడం వలన మహిళలు బయటి వ్యక్తులతో, సంబంధాలు గానీ, వారితో చర్చించడానికి గానీ అవకాశాలు తక్కువగా ఉంటాయి. కులపరమైన కట్టుబాట్లు మొదలగు వాటితో మహిళలు ఇతరులతో మాట్లాడాలన్నా, కలసి పని చేయాలన్నా వీలుకాకపోవడం జరుగుతుంది. అయితే 'చిప్' ఉపాధి పొదుపు సంఘాలను ఏర్పాటు చేయాలనే ప్రయత్నం ప్రారంభించినప్పుడు మహిళలతో మాట్లాడడం ఇబ్బందిగా ఉన్నది. చేనేతపై జరుగుతున్న ఉద్యమాలు, సమావేశాలు, సభలు, సదస్సులలో మహిళల భాగస్వామ్యం చాలా తక్కువగా కనబడుతుంది. మహిళల కోసం తయారు చేయబడే చేనేత ఉత్పత్తిలో మహిళలకు ప్రోత్సాహం దాదాపుగా తక్కువని అనుభవాలను బట్టి అర్థమవుతుంది.

## గ్రూపుల ఏర్పాటు

'చిప్' చేనేత రంగంలో చేనేత కుటుంబ ఉపాధి పొదుపు సంఘాలను ఏర్పాటు చేయ తలపెట్టినప్పుడు గ్రామాలను సందర్శించడం జరిగింది. గ్రామాలలోని చేనేత పెద్దలు, అనుభవజ్ఞులు, కార్మికులతో, గ్రూపు స్థాయి, గ్రామస్థాయి సమావేశాలు నిర్వహించాము. ఈ సమావేశాలలో మహిళలు పాల్గొనలేదు. మహిళలతో ఏర్పాటు చేయాల్సిన గ్రూపులలో మహిళలు రాకపోవడం వలన మాకు చాలా ఆశ్చర్యం వేసింది. మహిళల Participation మొదటి నుండి లేకపోవడం, అక్కడక్కడా నామమాత్రంగానే ఉండేది. గ్రూపు ఏర్పడడానికి క్రింది దశలు ఉన్నాయి.

1. గ్రామస్తులతో చర్చ
2. చిప్ ప్రచురణల పఠనం
3. లీడర్ల ఎన్నిక
4. గ్రూపు నియమాలు
5. పొదుపు నిర్ణయము
6. బ్యాంకు ఖాతా ఎక్కడ తెరవాలి
7. గ్రూపు పేరు
8. ఎంత మంది సభ్యులు ఉండాలి
9. పుస్తక నిర్వహణ
10. ఖర్చులు

పైన తెలిపిన విషయాలపై చర్చించి గ్రూపు సమిష్టిగా నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఉంటుంది. ఇందుకోసం నిర్వహించే సమావేశాలకు లీడర్లుగా ఎన్నిక కాబడేవారు కూడా అతి కష్టం మీద వచ్చారు. సభ్యులు, లీడర్ల ఎంపిక మొదలగు విషయాలన్నీ కూడా పురుషులే నిర్ణయాలు తీసుకునేవారు. బ్యాంకులో ఖాతా తెరవడానికి కూడా పురుషులే మాట్లాడేవారు. ఈ విషయాలన్ని గమనిస్తూనే గ్రూపులు ఏర్పాటు చేశాము. అయితే గ్రూపు ఏర్పడిన తరువాత గ్రూపు సమావేశాలు నిర్వహించాము. ఈ సమావేశాలకు అందరూ పురుషులే హాజరయ్యారు. మహిళలు రావలసిన అవసరం లేదు. నిర్ణయాలు తీసుకునేది మేము కదా అనే వారు. అయితే ఇది కుటుంబ ఉపాధి సంఘం కాబట్టి కుటుంబ పెద్దలు ఇద్దరూ (భార్య, భర్తలు) ఉంటే బాగుంటుందని నచ్చచెప్పాము. ప్రయత్నాంకి పెద్దగా మార్పు కనబడలేదు. మహిళా భాగస్వామ్యం పెరగడానికి తీసుకున్న పద్ధతులు.

- గ్రూపు స్థాయిలో పురుషులతో చర్చించడం
- మహిళలు చేస్తున్న, సాధిస్తున్న విజయాలను చెప్పడం
- సంఘాలలో మహిళలు ఉంటే కుటుంబానికి వచ్చే ఆర్థిక పరమైన ఉమయోగాలు
- కొన్ని రకాల ప్రభుత్వ పథకాల గురించి లీడర్లతో సమావేశం
- శిక్షణ : భాగస్వామ్యం, ఐక్యత, నాయకత్వం

పైన తెలిపిన పద్ధతులు చేపట్టిన తరువాత చీరాలలోని గురవయ్యకాలని, నిడమానూరు, సిరిపురంలలో మహిళలు, పురుషులు కలసి సమావేశాలలో పాల్గొనడం, నిర్ణయాలు తీసుకునేటప్పుడు ఒకరివైపు ఒకరు చూడటం, ఆ తరువాత నిర్ణయాలు తీసుకోవడం వంటివి ప్రారంభమైనవి.

**ఇంకా అవసరమైనవి**

- మహిళా దృక్పథంతో, క్లస్టర్ స్థాయి శిక్షణ
- పుస్తక నిర్వహణ, సంస్థాగత నిర్మాణం
- సామర్థ్యత పెంపుదలపై శిక్షణలు
- ఉత్పత్తి సంబంధాలు – స్త్రీ పురుషుల పాత్ర
- కుటుంబ ప్రగతి – స్త్రీ పురుషుల పాత్ర వంటి ప్రాథమిక విషయాలపైన సమాచారం, శిక్షణలు అవసరం

**ఉపాధి పొదుపు సంఘాల మార్కెట్ కార్యక్రమము**

| Details | Budget | Expenditure | Balance |
|---|---|---|---|
| Actual Budget | 4,23,000 | | |
| Programme Delivery expenditure | 3,23,000 | 44,385 | 2,78,615 |
| Livelyhood support | 2,00,000 | 77,000 | 1,23,000 |
| ఖర్చు Octor 30 వరకు | | 1,21,385 | 3,01,615 |

**November 2005 to May 2006 అంచనా:**

| | | |
|---|---|---|
| Field Assistants 4 x 3300 x 7 | = | 92,400 |
| Travel 4 x 700 x 7 | = | 19,600 |
| Consultant Nalgonda 1 x 5000 x 7 | = | 35,000 |
| Consultant Chirala 1 x 3,000 x 7 | = | 21,000 |
| Travel | = | 10,215 |
| Livelyhood support 4 groups x 20,000 | | |
| (for Nalgonda) 3 groups 43,000 for chirala | = | 1,23,000 |
| | | --------- |
| Total: | = | 3,01,215 |
| | | --------- |

## KHC కళాశాలలో గ్రూపుల పాత్ర

చేనేత అవగాహన ఉద్యమం కళాశాలలో ఏర్పాటు చేశాము. ఈ ప్రయత్నం ప్రధానంగా మహిళా కళాశాలల్లో నిర్వహించాము. విద్యార్థినులకు చిప్ ప్రచురణల సమాచారం అందించి, మూడు రకాల పోటీలు నిర్వహించాము. ఈ పోటీలకు 1. వక్తృత్వ 2. వ్యాసరచన 3. చిత్రలేఖనం. ఇవి రెండు రోజులు జరిగేవి. చేనేత రంగంపై అవగాహన పరచడం. చేనేత ఉత్పత్తులకు మార్కెట్ జరిగేలా చూడటం.

| తేది | స్థలం | కళాశాల పేరు | పాల్గొన్న వారి సంఖ్య | | | | చేనేత వస్త్రాల కొనుగోలు విలువ రూ. |
|---|---|---|---|---|---|---|---|
| | | | వ్యాసరచన | వక్తృత్వ | చిత్రలేఖనం | మొత్తం | |
| 28 అక్టోబర్, 2004 | రామకృష్ణాపురం | చిప్ కేంద్రంలో | - | - | 15 | 15 | - |
| 18 నవంబర్, 2004 | విజయవాడ | మేరిస్టెల్లా కళాశాల | 172 | 17 | 30 | 219 | 35,000 |
| 24 నవంబర్, 2004 | కరీంనగర్ | ఉమెన్స్ డిగ్రీ కళాశాల | 85 | 10 | 5 | 100 | 31,500 |
| 25 నవంబర్, 2004 | మడికొండ | తెలుగు బాల మహిళా ప్రగతి ప్రాంగణం | 10 | 8 | 2 | 20 | - |
| 25 నవంబర్, 2004 | వరంగల్ | ఎ.ఎస్.ఎమ్. మహిళా డిగ్రీ కళాశాల | 135 | 7 | 18 | 160 | 26,000 |
| 18 ఫిబ్రవరి, 2005 | ఏలూరు | సర్.సి.ఆర్.రెడ్డి మహిళా మహిళా కళాశాల | 55 | 14 | 8 | 77 | 44,000 |
| 4, 5 మార్చి, 2005 | కడప | ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల | 13 | 7 | - | 20 | 5,000 |
| 21, 22 మార్చి, 2005 | నల్లగొండ | స్వామి రామానంద తీర్థ ఇంజనీరింగ్ కళాశాల | 15 | 6 | 4 | 25 | 6,000 |

ఉపాధి అవకాశాలపైన చర్చించడం, అవగాహనపరచడం, ఈ కార్యక్రమానికి చీరాలలో, వేటపాలెంలో గ్రూపు మదర్ ఇండియా చేనేత మహిళా పొదుపు సంఘం వారు, మేరిస్టెల్లా కళాశాల విజయవాడ, సర్ సి.ఆర్.రెడ్డి. కళాశాల ఏలూరు. ఎ.ఎస్.ఎస్.ఎమ్. మహిళా డిగ్రీ కళాశాల వరంగల్, ఉమెన్స్ డిగ్రీ కళాశాల, కరీంనగర్, తెలుగు బాల మహిళా ప్రగతి

ప్రాంగణం మడికొండ మొదలగు ప్రాంతాలలో నిర్వహించిన కార్యక్రమాలకు పాల్గొన్నారు. నల్లగొండలోని స్వామి రామానంద తీర్థ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమానికి నారాయణపురంలోని సంగీత సమభావన కుటుంబ ఉపాధి పొదుపు సంఘం గ్రూపు వారు పాల్గొని వస్త్ర ప్రదర్శన మరియు అమ్మకాలు చేయడం జరిగింది. ఇది చాలా ఉపయోగకరమైనది అని చాలా మంది అభిప్రాయపడినారు.

## ఏమి సాధించాము

ఉపాధి సంఘాల ఏర్పాటు :

చీరాల - 5

నల్లగొండ - 5

మొత్తం మగ్గాలు :

చీరాల - 50

నల్లగొండ - 70

కుటుంబ స్థాయి సర్వే - 8 గ్రూపులు 77 కుటుంబాలు

కుటుంబ ఆదాయ వ్యయాల వివరాలు - 11 కుటుంబాలు

ఉత్పత్తి రెండు దశలు - 1 గ్రూపు

ఒక దశ - 3 గ్రూపులు

శిక్షణలు :

(1) పుస్తక నిర్వహణ

(2) నాయకత్వం, ఐక్యత, పొదుపు

## Group Visiting Details

| క్ర.స. | సంఘం పేరు | ఎన్ని సార్లు దర్శించినది |
|---|---|---|
| | ప్రకాశం | |
| 1. | మదర్ ఇండియా చేనేత మహిళా పొదుపు సంఘం | 10 |
| 2. | స్రవంతి చేనేత మహిళా పొదుపు సంఘం | 16 |
| 3. | ఝాన్సీ లక్ష్మీబాయ్ పొదుపు సంఘం | 3 |
| 4. | భద్రావతి పొదుపు సంఘం | 3 |
| 5. | జయలక్ష్మి పొదుపు సంఘం | 10 |
| 6. | శ్రీరామ యువజన సంఘం | 2 |
| 7. | భవానీ చేనేత మహిళా పొదుపు సంఘం | 3 |
| | నల్లగొండ | |
| 1. | సంఘీత సమభావన | 12 |
| 2. | గాయిత్రీ పొదుపు సంఘం | 7 |
| 3. | "ఓం" పొదుపు సంఘం | 10 |
| 4. | శృతి సమభావన | 7 |
| 5. | శివ పార్వతీ | 3 |

## సంఘం ఏర్పాటు కొరకు

| క్ర.సం. | గ్రామము | ఎన్ని సార్లు సందర్శించాము | ఎంతమందితో కలిసి చర్చించాము |
|---|---|---|---|
| | ప్రకాశం | | |
| 1. | 300 కాలనీ | 15 | 40 |
| 2. | సాయి కాలనీ | 10 | 30 |
| 3. | సిధూర్ కాలనీ | 8 | 20 |
| 4. | గురవయ్య కాలనీ | 7 | 30 |
| 5. | మోహన్‌రావు కాలనీ | 6 | 10 |
| 6. | వేటపాలెం | 6 | 20 |
| 7. | రామానగర్ | 5 | 14 |
| 8. | రామన్నపేట | 4 | 10 |
| 9. | ఐ.టి.ఐ. కాలనీ | 20 | 35 |
| 10. | రాపర్ల | 3 | 25 |
| 11. | బి. నిడమానూరు | 10 | 45 |
| 12. | ఈతముక్కల | 6 | 50 |
| 13. | వలపర్ల | 1 | 5 |
| 14. | తాటిపర్తివారిపాలెం | 2 | 15 |
| 15. | జబ్బార్ కాలనీ | 2 | 10 |
| 16. | సిలోన్ కాలనీ | 3 | 6 |
| 17. | శారద కాలనీ | 1 | 3 |
| | నల్లగొండ | | |
| 1. | గొల్నెమల్లి | 8 | 15 |
| 2. | పెద్దకాపర్తి | 10 | 25 |
| 3. | ఎల్లంకి | 12 | 18 |
| 4. | శిరిపురం | 9 | 30 |
| 5. | నారాయణపురం | 11 | 40 |
| 6. | రామన్నపేట | 4 | 8 |
| 7. | పల్లెర్ల | 8 | 20 |
| 8. | మోతుకూరు | 2 | 6 |

## పుస్తక నిర్వహణ

| క్ర.స. | సంఘం పేరు | పుస్తక వివరము | ప్రారంభించిన నెల | ఎప్పటి వరకు |
|---|---|---|---|---|
| 1. | మదర్ ఇండియా చేనేత మహిళా పొదుపు సంఘం | 1. వ్యక్తిగత పాస్ పుస్తకం<br>2. తీర్మానాల పుస్తకం<br>3. పొదుపు మరియు అప్పు పుస్తకం<br>4. లావాదేవీల పుస్తకం<br>5. బ్యాంకు పాస్ పుస్తకం | 5 ఏప్రిల్, 05 | నవంబర్, 05 |
| 2. | స్రవంతీ చేనేత మహిళా పొదుపు సంఘం | 1. వ్యక్తిగత పాస్ పుస్తకం<br>2. తీర్మానాల పుస్తకం<br>3. పొదుపు మరియు అప్పు పుస్తకం<br>4. లావాదేవీల పుస్తకం<br>5. బ్యాంకు పాస్ పుస్తకం | 6 మే, 05 | నవంబర్, 05 |
| 3. | జయలక్ష్మి పొదుపు సంఘం పొదుపు సంఘం | 1. వ్యక్తిగత పాస్ పుస్తకం<br>2. తీర్మానాల పుస్తకం<br>3. పొదుపు మరియు అప్పు పుస్తకం<br>4. లావాదేవీల పుస్తకం<br>5. బ్యాంకు పాస్ పుస్తకం | జూన్, 05 | నవంబర్, 05 |
| 4. | సంఘీత సమభావన | 1. వ్యక్తిగత పాస్ పుస్తకం<br>2. తీర్మానాల పుస్తకం<br>3. పొదుపు మరియు అప్పు పుస్తకం<br>4. లావాదేవీల పుస్తకం<br>5. బ్యాంకు పాస్ పుస్తకం | 4 మార్చి, 05 | నవంబర్, 05 |
| 5. | గాయిత్రీ పొదుపు సంఘం | 1. వ్యక్తిగత పాస్ పుస్తకం<br>2. తీర్మానాల పుస్తకం<br>3. పొదుపు మరియు అప్పు పుస్తకం<br>4. లావాదేవీల పుస్తకం<br>5. బ్యాంకు పాస్ పుస్తకం | 1 మార్చి, 05 | నవంబర్, 05 |
| 6. | ఓం పొదుపు సంఘం | 1. వ్యక్తిగత పాస్ పుస్తకం<br>2. తీర్మానాల పుస్తకం<br>3. పొదుపు మరియు అప్పు పుస్తకం<br>4. లావాదేవీల పుస్తకం<br>5. బ్యాంకు పాస్ పుస్తకం | 2 మార్చి, 05 | నవంబర్, 05 |
| 7. | శృతి సమభావన | 1. వ్యక్తిగత పాస్ పుస్తకం<br>2. తీర్మానాల పుస్తకం<br>3. పొదుపు మరియు అప్పు పుస్తకం<br>4. లావాదేవీల పుస్తకం<br>5. బ్యాంకు పాస్ పుస్తకం | 10 అక్టోబర్. 05 | నవంబర్, 05 |
| 8. | శివపార్వతి | 1. వ్యక్తిగత పాస్ పుస్తకం<br>2. తీర్మానాల పుస్తకం<br>3. పొదుపు మరియు అప్పు పుస్తకం<br>4. లావాదేవీల పుస్తకం<br>5. బ్యాంకు పాస్ పుస్తకం | 5 ఏప్రిల్, 05 | నవంబర్, 05 |

## ఏమి చెయ్యాలి

| క్ర.స. | గ్రూపు పేరు | చెయ్యవలసింది |
|---|---|---|
| 1. | ఓం చేనేత మహిళ పొదుపు సంఘం – నారాయణపురం | ✧ సామర్థ్యత పెంపుదలపై శిక్షణ<br>✧ సంస్థాగత నిర్మాణం, వ్యాపార అభివృద్ధి<br>✧ సిల్క్, కాటన్ మధ్య గల తేడాలపై అవగాహన<br>✧ మహిళలకు రంగుల అద్దకంపై శిక్షణ<br>✧ నాణ్యతను గుర్తించే సాధనం<br>✧ కంప్యూటర్ డిజైనింగ్‌లో శిక్షణ<br>✧ షేడ్ కార్డులు<br>✧ వర్కింగ్ క్యాపిటల్ ఒక్క మగ్గానికి కనీ<br>✧ మహిళా ధృక్పథంతో అవగాహనా కార్యక్రమం<br>✧ పట్టు, జరీ నూలు కేంద్రం<br>✧ ప్రత్యక్ష మార్కెట్టు<br>✧ పొగరాని పొయ్యిలు |
| 2. | గాయత్రి చేనేత మహిళ పొదుపు సంఘం – సిరిపురం | ✧ మహిళా దృక్పదంతో అవగాహనా కార్యక్రమం<br>✧ మార్కెట్, డిజైన్‌ల మార్పుపై అవగాహన<br>✧ కాటన్ షేడ్ కార్డులు<br>✧ వర్కింగ్ కేపిటల్<br>✧ మహిళలకు డైయింగ్‌లో శిక్షణ<br>✧ పొగరాని పొయ్యిల ఏర్పాటు<br>✧ సామర్థ్యత పెంపుదలపై శిక్షణ<br>✧ పుస్తకనిర్వహణ, సంస్థాగత నిర్మాణం<br>✧ ప్రత్యక్ష మార్కెట్ సౌకర్యం నాణ్యతను గుర్తించే సాధనం |
| 3. | శృతి చేనేత మహిళ పొదుపు సంఘం – పల్లెర్ల | ✧ నూలు అందుబాటుకు నూలు కేంద్రం<br>✧ నూలు పోసే ఆసు మిషన్<br>✧ ప్రత్యక్ష మార్కెట్ సౌకర్యం<br>✧ మహిళా దృక్పథంతో శిక్షణ<br>✧ వర్కింగ్ కాపిటల్<br>✧ సంస్థాగత నిర్మాణం, పుస్తక నిర్వహణ, నాయకత్వంపై శిక్షణలు<br>✧ నాణ్యతను గుర్తించే సాధనం<br>✧ పొగరాని పొయ్యిలు |
| 4. | సంగీత సమభావన పొదుపు సంఘం – చౌటుప్పల్ | ✧ వర్కింగ్ కాపిటల్<br>✧ సంస్థాగత నిర్మాణం, పుస్తకనిర్వహణపై శిక్షణ<br>✧ నాణ్యతను కొలిచే సాధనం<br>✧ పొగరాని పొయ్యిల ఏర్పాటు<br>✧ మహిళలకు రంగులు అద్దకంలో శిక్షణ<br>✧ ప్రత్యక్ష మార్కెట్ సంబంధాల ఏర్పాటు |

## ఏమి చెయ్యాలి

| క్ర.స. | గ్రూపు పేరు | చెయ్యవలసింది |
|---|---|---|
| 1. | జయలక్ష్మి పొదుపు సంఘం – బి.నిడమానూరు<br>• ఘాన్సీ లక్ష్మిబాయి పొదుపు సంఘం – ఈతముక్కల<br>• భద్రావతి మహిళా పొదుపు సంఘం – ఈతముక్కల | ✧ నూలు కేంద్రం<br>✧ ఆసు మిషన్<br>✧ డైయింగ్ యూనిట్<br>✧ డైయింగ్‌లో శిక్షణ<br>✧ షేడ్ కార్డు, నాణ్యతను కొలిచే సాధనం<br>✧ సామర్థ్యత పెంపుదలపై శిక్షణ<br>✧ సంస్థాగత నిర్మాణం, వ్యాపార అభివృద్ధిపై శిక్షణలు<br>✧ వర్కింగ్ కాపిటల్<br>✧ మహిళా దృక్పథంతో అవగాహన<br>✧ మార్కెట్ సౌకర్యం |
| 2. | శ్రవంతి చేనేత మహిళా పొదుపు సంఘం – గురవయ్య కాలనీ,<br>• భవానీ చేనేత మహిళా పొదుపు సంఘం – సిధూర్ కాలనీ,<br>• మదర్ ఇండియా చేనేత మహిళా పొదుపు సంఘం – వేటపాలెం | ✧ రుణాల, వడ్డీలపై శిక్షణ<br>✧ చేనేత కార్మిక వ్యాపార వ్యవస్థలపై శిక్షణ<br>✧ మార్కెట్<br>✧ వర్కింగ్ కాపిటల్<br>✧ జాకార్డు మిషన్ పరికరాల రిపేరుపై శిక్షణ<br>✧ మగ్గం నిర్మాణంపై శిక్షణ<br>✧ నాణ్యతను కొలిచే సాధనం<br>✧ రంగులపై అవగాహన<br>✧ నూలు నాణ్యతపై అవగాహన |

# సంస్థ చేపట్టిన కార్యక్రమాలు

- చేనేత కార్మికులకు నూతన వ్యాపార పద్ధతులపై శిక్షణ కార్యక్రమము
- చేనేత కార్మికులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమము
- యువతీ యువకులకు ఉపాధి అవకాశాలపై అవగాహనా కార్యక్రమం
- మహిళలకు ఆరోగ్య శిభిరాలు
- చేనేత షెడ్డు కార్మికుల స్థితిగతులపై అధ్యయన నివేదిక
- పొదుపు సంఘాలకు పుస్తక నిర్వహణపై శిక్షణ కార్యక్రమము
- వృద్ధ చేనేత కార్మికులను వృద్ధాశ్రమంలో చేర్పించుట
- యువతీ యువకులకు ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం
- విద్యార్థినీ విద్యార్థులకు చేనేత రంగంపై అవగాహన కార్యక్రమం
- గ్రామీణ పట్టణ ప్రాంతాలలో విద్యపై అవగాహన కార్యక్రమం
- పట్టణ ప్రాంతంలో పర్యావరణంపై సదస్సు
- చేనేత కార్మికులకు – పోషక ఆహారంపై అవగాహనా కార్యక్రమం
- బడ్జెట్‌పై చర్చా కార్యక్రమం
- వర్క్‌షాప్‌లు
- వివిధ రకాల సమస్యలపై కరపత్రాలు
- వికలాంగులకు చేయూత కొరకు సదస్సులు
- కార్మికులకు పక్కా గృహాల నిర్మాణానికై సదస్సు
- మహిళలకు మైక్రో క్రెడిట్ ప్లాన్‌పై శిక్షణ
- పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాలలో పాల్గొనడం
- కుటుంబ నియంత్రణ

**పులుగుజ్జు సురేష్**

ప్రసిడెంట్